జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం, మార్చి 14, 2026 పేజీలు: 8







# గ్యాస్ సరఫరాపై అపోహాలు వద్దు

-ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దు.
-బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు
-అపోహాలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు.
-చర్యలు కఠినంగా ఉంటాయి.
-జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి
- రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి**
**మార్చ్ 13 (ప్రజా జ్యోతి)**

గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, గ్యాస్ సరఫరా పై అపోహాలు నమ్మవద్దని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గ్యాస్ సిలిండర్ల పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతోటే ఈ దుస్థితి ఏర్పడిందని,గృహ వినియోగదారులతో

-మిగతా 2లో..



## ప్రతిష్టాత్మకంగా ప్రజా పరిపాలన
# ప్రగతి ప్రణాళిక
## మంత్రి జూపల్లి కృష్ణారావు



2లో

## ఆహార పంపిణీలో ప్రమాణాలు
# పాటించాలి

-విద్యార్థుల ఆహార హక్కుకు భంగం కలిగిస్తే చర్యలు
- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**నాగర్ కర్నూల్ మార్చి 13**
**(ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)**

జిల్లాలోని పేదలు, విద్యార్థులు, గర్భిణులకు ఆహార భద్రత కింద అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు, అందాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించిన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలో పర్యటించిన

-మిగతా 2లో..

## డొమెస్టిక్ గ్యాస్‌ను వాణిజ్యానికి వాడితే
# కఠిన చర్యలు
## - జిల్లాలో ఎల్పీజీ కొరత లేదని కలెక్టర్ స్పష్టం

**మహబూబ్‌నగర్, మార్చి 13**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా హెచ్చరించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీసీ కాన్ఫరెన్స్ హాల్‌లో గ్యాస్ సరఫరా పరిస్థితిపై జిల్లా ఎస్పీ దరావత్ జానకి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, గ్యాస్ కంపెనీల సేల్స్ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, డీటీలు పాల్గొన్న సమావేశంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

-మిగతా 2లో..



## గ్యాస్ సరఫరాపై

# అపోహాలు వద్దు

పాటు ఆసుపత్రులకు,విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ సంస్థలకు,ఆశ్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ పర్యవేక్షణ జరుగుతుందని మంత్రి తెలిపారుఅమెరికా-ఇరాన్ కు మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజల్లో లేని పోనీ అపోహాలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.

సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు.ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు,వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు.అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వాలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు.పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ యాసంగి ధాన్యం సేకరణ కు గన్నీ లు,ధాన్యం నిల్వ కు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.జిల్లాలలో వరి సాగు పెరిగిందని,పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ వీసీ లో నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, పౌర సరఫరాల శాఖ అధికారి బాల్ రాజ్, సైదులు, ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక

కొల్లాపూర్ మార్చి 13 ప్రజా జ్యోతి

కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్న మొలచింతలపల్లి గ్రామంలో 99 రోజుల ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మే 6 తారీకు నుండి జూన్ 12 వరకు అంటే 99 రోజులపాటు ఈ కార్యక్రమాలు గ్రామాలలో విద్య వైద్యం సంక్షేమం వ్యవసాయం క్రీడలు యువత నైపుణ్యాల వంటి అంశాలపై విడుదల వారీగా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు నిర్వహించబడుతుంది ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మేకల వరలక్ష్మి శ్రీనివాస్ ప్రజల తరఫున మంత్రిని గ్రామ రైతులకు రైతుబంధు వెయ్యాలని అడిగారు అదే విధంగా మొలచింతనపల్లి ముక్డిగున్న గ్రామానికి సంబంధించిన జిల్దర్ తిప్ప చెరువుకు నీళ్లు ఇస్తే రైతులకు పంటలు పండే అవకాశాలు ఉన్నాయని అదేవిధంగా గ్రామ రైతులు వలసలు వెళ్లకుండా వ్యవసాయ పొలాన్ని సాగు చేసుకుంటారని అదేవిధంగా వడ్ల కొనుగోలులో ఎక్కువ తరుగు తీయడం వలన రైతులకు తీరని నష్టం జరుగుతుందని సర్పంచ్ వరలక్ష్మి మంత్రికి వివరించారు,మొలచింతలపల్లి గ్రామంలో పర్యటించిన కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావును ఆ గ్రామ సర్పంచ్ మేకల వరలక్ష్మి రాజకీయాలకు అతీతం గా తమ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.దీనికి మంత్రి జూపల్లి కృష్ణారావు సర్పంచ్ మాట్లాడిన మాటలకు పై ఆగ్ర తాను ఏడు పర్యాయాలు కొల్లాపూర్ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచానని, తాను ఎమ్మెల్యేగా ఓడిపోయిన టైం లో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి పరోక్షం గా (బీరం హర్షవర్ధన్ రెడ్డి), మొలచింతలపల్లి గ్రామ నాయకులు పై అక్రమంగా కేసులు బనాయించి వారిని అరిగోసుల పెడుతూ కోర్టుల చుట్టూ తిప్పిన నాడు ఏమైంది మీరు ఎందుకు ఆ రోజు నోరు ఎత్తలేదు ఈ రోజు రాజకీయాలకు అతీతం గా అభివృద్ధి అంటూ నన్ను అడుగుతున్నారు అంటూ సర్పంచ్ వరలక్ష్మిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.బరాబర్ నేను రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధి కొరకు రాజకీయాలు చేస్తాను నా వర్గ ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేస్తాం అని మంత్రి కరాకండిగా తాను ఎవరితోటి చెప్పించుకోనని తనకు నచ్చిన పద్ధతిలో తాను అభివృద్ధి చేసుకుంటూ పోతానని మంత్రి ఆగ్రహంతో ఊగిపోతూ సమాధానము చెప్పారు.గిల్దార్ తిప్ప చెరువుకు కృష్ణానది నీరును రాజకీయాలకతీతంగా తీసుకురావాలని సర్పంచ్ కోరుతున్నారని దానికి తాను ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మూడు వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 16 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించానని అన్నారు. తాను కొల్లాపూర్ ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పుడు, రాష్ట్ర మంత్రిగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉన్నప్పుడు మంత్రిని తీసుకోవచ్చి నార్లాపూర్ గ్రామం దగ్గర దిల్దారి డిపార్ట్ చెరువుకు నీరు అందించేందుకు శంకుస్థాపన చేయించాలని అయితే ఆ తర్వాత వచ్చిన ఎమ్మెల్యే ఆ పనులను పండబెట్టారు నాన్న పెట్టారు, నీరును ఆకాశం పై నుండి ఎత్తి తీసుకొచ్చి దిల్దారి తిప్పను నింపుతానని పొడుస్తాను నరుకుతాను అంటూ ప్రగల్భాలు పలికారని మరి ఇప్పుడు ఆయన ఎక్కడ ఉన్నాడు ఎందుకు దీర్ఘాలు తిప్పకు సాగునీరు తీసుకురాలేదని మంత్రి ప్రశ్నించారు.64 ఏళ్ల కాలంలో 24 మంది ముఖ్యమంత్రులు మారారని వారు ఆనాడు ఆరు కోట్ల అప్పులు చేసి ఉంటే ఒక కేసీఆర్ ఐదేళ్ల కాలంలో 60 కోట్ల అప్పులు తీసుకొచ్చి ప్రభుత్వంపై రుద్దారని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసిఆర్ తీసుకొచ్చిన ఏ ఒక్క పథకాన్ని రద్దు చేయకుండా 60 కోట్ల వడ్డీని నెలకు కడుతూ కూడా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని జూపల్లి కృష్ణారావు అగ్రహం తో అన్నారు.22 కోట్లతో నేడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చేపడుతున్నదని ఆనాడు 550 అడుగుల ఇండ్ల నిర్మాణాల కొరకు ఐదు లక్షల రూపాయలను విడుదల చేస్తానని కేసీఆర్ అంటే అవి ఇంటి నిర్మాణానికి సరిపోవు ఒక లక్ష రూపాయలను పెంచనైనా పెంచు లేకపోతే 55 అడుగుల నిర్మాణాన్ని 500 కైనా తగ్గించు అని, ఏడుసార్లు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి టెండర్లు పిలిచిన ఏ ఒక్కరు రాలేదని అదే విషయం గురించి ఆనాడు తాను ముఖ్యమంత్రి కేసీఆర్ తో పోరాడానని ఆయన ముఖ్య మంత్రి వినకపోవడం తో మోచేతికి బెల్లం ను వృద్ధి నాకమంటే తాను వినలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు మూడున్నర ఏండ్ల ఎమ్మెల్యే కాలం మంత్రి పదవి ఉన్న తాను ఆనాడు మంత్రి పదవికి రాజీనామా చేశానని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా లోనూ నా వంతు పాత్ర కృషి ఉన్నదని మంత్రి జూపల్లి కృష్ణారావు ఉద్వేగ భరితం గా అన్నారు,ప్రస్తుతం ఇంకా మూడున్నర సంవత్సరాల కాలం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదని ప్రజలు ఆశీర్వదించి మళ్లీ ఓట్లు వేసి గెలిపిస్తే రాబోయే మరో 5 ఏళ్లు కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉంటుందని మంత్రి జూపల్లి కృష్ణారావు భీమాను వ్యక్తం చేశారు.బరాబర్ రాజకీయాలు చేస్తాం రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి చేస్తాం ఎవరితో తాను చెప్పించుకోనని గ్రామాల అభివృద్ధికి తాను ఏమి చేయాలనా అది చేస్తానని మంత్రి జూపల్లి కృష్ణా ఆగ్రహావేశాలతో జీల్దార్ తిప్పకు సాగునీరును రాజకీయాలకు అతీతంగా తీసుకురావాలని తనను కోరిన మొలచింతలపల్లి గ్రామ సర్పంచ్ మేకల వరలక్ష్మి పై మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

## ఆహార పంపిణీలో ప్రమాణాలు పాటించాలి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలుపై శుక్రవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి తెలంగాణ ఆహార కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, రంగినేని శారద, అదనపు కలెక్టర్ అమరేందర్, జడ్పీ సీఈవో దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు సంబంధిత శాఖ అధికారులతో కలిసి ఆయన హాజరయ్యారు. తొలుత పౌరసరఫరాలు, ఐసీడీఎస్, వెల్ఫేర్ హాస్టల్స్, మధ్యాహ్న భోజన పథకం, వైద్యశాఖ తదితర శాఖల అధికారులు, పాఠశాలల హెచ్ఎంలు, సంక్షేమ వసతి గృహ సంరక్షకులు, అంగన్వాడీ కార్యకర్తలతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గోలి శ్రీనివాస్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....., జాతీయ ఆహార భద్రత చట్టం అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అంగన్‌వాడీలు, వసతి గృహాలు, రేషన్ దుకాణాలను తనిఖీ చేశామన్నారు. జిల్లాలో ఇటీవలే కల్వకుర్తిలో పర్యటించిన నేడు అచ్చంపేటలో పర్యటించిన సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన మెనూ ప్రకారం భోజనము అందడం లేదని గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. అధికారులందరూ విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి హాస్టల్లో పాఠశాలల్లో తప్పనిసరిగా సంబంధిత అధికారుల ఫోన్ నెంబర్లను విద్యార్థులకు అందుబాటులోఉంచాలన్నారు.పౌరసరఫరాలు, స్త్రీ శిశు సంక్షేమ, విద్యాశాఖ, వెల్ఫేర్ హాస్టల్స్, మధ్యాహ్న భోజన పథకంపై తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలో తనిఖీలు చేసిన వివిధ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థుల రుచికరమైన భోజనం అందించలేకపోతున్నారని గమనించామన్నారు. అనేక చోట్ల విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు లోపాలను సరి చేసుకుని నాణ్యమైన ఆహారం అందించాలని అధికారులను ఆదేశించారు.పరిస్థితి ఇలానే ఉంటే అధికారులపై చర్యలు తీసుకునే అధికారం కమిషన్ ఉందని ఆయన గుర్తు చేశారు.పేదరికం పోవాలంటే చదువు చాలా ముఖ్యమన్నారు. అంగన్ వాడీ కేంద్రాలకు ఎగ్స్, పాలు, బాలామృతం, ఆట వస్తువులు సక్రమంగా సరఫరా చేయాలని సూచించారు.ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ అమరేందర్ మాట్లా డుతూ. జాతీయ ఆహార భద్రత చట్టం-2013ను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి చర్యలుతీసుకుంటుందని అన్నారు. మెనూ ప్రకారం హాస్టళ్లల్లో పౌష్టిక ఆహారం అందేలా పర్యవేక్షిస్తామన్నారు. అంతకుముందు కమిషన్ సభ్యులు ఆనంద్, శారదా మాట్లాడుతూ ఆహార భద్రత చట్టం 2013 పాటించాల్సిన సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డొమెస్టిక్ గ్యాస్‌ను వాణిజ్యానికి వాడితే కఠిన చర్యలు

ఈ సందర్భంగా జిల్లాలో ఎల్పీజీ డీలర్ల వద్ద బుకింగ్, స్టాక్, సరఫరా పరిస్థితిని సమీక్షించి ప్రతిరోజు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో గృహ అవసరాల కోసం వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు ఎటువంటి కొరత లేదని ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు సమావేశంలో తెలిపారు.అమెరికా--ఇరాన్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో చమురు, ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడిందనే ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ పేర్కొన్నారు.అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థల వసతి గృహాలు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం గ్యాస్ సరఫరా చేయాలని సూచించారు. జిల్లాలో గృహ అవసరాల గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం లేదా స్టాక్‌గా నిల్వ చేయడాన్ని అరికట్టేందుకు పౌర సరఫరాల శాఖ అధికారులు, డీటీలతో కలిసి ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ బృందాలు హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. .జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు సకాలంలో డెలివరీ చేయాలని, డెలివరీ బాయ్‌లు డైవర్ట్ చేయకుండా డీలర్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ అవసరాల గ్యాస్‌ను 2 కిలోల రీఫిల్‌లుగా మార్చి వాణిజ్య అవసరాలకు వినియోగించడం ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్లు నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం సరఫరా చేయాలని, తూనికలు-కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ అధికారి సూర్య కిరణ్, లీగల్ మెట్రాలజీ అధికారి రవీందర్ పాల్గొన్నారు.

# ప్రతి వస్తువు కొనేటప్పుడు రశీదు తప్పనిసరి

**- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే . లక్ష్మి పతి గౌడ్**

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 13 (ప్రజా జ్యోతి)**






రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారం నారాయణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆధ్వర్యంలో పేరపల్ల గ్రామములో "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం" సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని , ఇందు నిమిత్తం ప్రభుత్వాలు వినియోగదారుల ఫోరమ్‌లను ఏర్పాటు చేసారని , ప్రతి వస్తువు కొనేటప్పుడు వినియోగదారులు తప్పనిసరిగా వస్తువు కొన్నట్లు నిర్ధారించే రశీదును తప్పనిసరిగా పొందాలని అపుడే వినియోగదారుడు మోసపోయినపుడు వినియోగదారుల రక్షణ చట్టం ధ్వారా న్యాయం పొందవచ్చునని తెలిపారు. ఈ చట్టం సురక్షితమైన ఉత్పత్తులు మరియు సేవలను అందించడం, సరైన సమాచారాన్ని అందించడం, ఫిర్యాదు చేయడానికి హక్కులు కలవని తెలిపారు . జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పేదలకు మరియు రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు నకిలీ విత్తనాలతో మోసపోతుంటారని, తాము ఖరీదు చేస్తున్న విత్తనాలు మరియు క్రిమి సంహారక మందులు కొన్నపుడు వాటి యొక్క బిల్లులు జాగ్రత్తగా కాపాడుకోవాలని ఒకవేళ అవి సరిగా పని చేయకపోయినా, విత్తనాలు మొలకెత్తకపోయినా వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలనీ తదుపరి వారు ఎంక్వాయిరీ చేసి సంబంధిత కంపెనీలపై కేసులు నమోదు చేసి రైతుకు నష్టపరిహారం ఇప్పిస్తారని వారు తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలను, రసాయనిక ఎరువులను అమ్ముతున్నట్లయితే అధికారులకు ఫిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని తెలిపారు. రైతుల సేవ మరియు సమాచార నిమిత్తం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారు అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ను అప్పక్ పల్లి గ్రామములో ఏర్పాటు చేసి వున్నారని , ఆ కేంద్రం ద్వారా రైతులకు అవగాహనా కల్పిస్తున్నామని తెలిపారు . ఇట్టి కార్యక్రమానికి జిల్లా పౌర సరఫరాల అధికారి వి. బాల రాజు, , స్థానిక సర్పంచు ఎం. ఆంజనేయులు , అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి నరహరి, పౌర సరఫరాల అనధికారులు బొడ్డు బాలరాజు , మరియు పారా లీగల్ వాలంటీర్లు , గ్రామా ప్రజలు పాల్గొన్నారు .

# నవజాత శిశువుల తల్లులకు హెల్త్ కిట్లు పంపిణీ

**- పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం**

**మహబూబ్‌నగర్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**



మహబూబ్‌నగర్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకున్న మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల తల్లులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హెల్త్ కిట్లు మరియు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే "ఆరోగ్య మహబూబ్‌నగర్"గా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గత రెండేళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేస్తూ, ప్రజలకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రసవం అనంతరం తల్లులు మరియు శిశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన హెల్త్ కిట్లు మరియు హెల్త్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యుడు బెజ్జగం రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోస్గి శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నగరంలో పరిశుభ్రత కార్యక్రమాలు

**- డ్రై డే--ఫ్రైడే ద్వారా దోమల నివారణపై అవగాహన**

**మహబూబ్‌నగర్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్‌లలో పరిశుభ్రత కార్యక్రమాలు మరియు డ్రై డే--ఫ్రైడే అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 22, 44, 45, 37, 38, 41, 42 డివిజన్‌లలో మేయర్ జి. మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, కమిషనర్ రామానుజుల రెడ్డి పర్యటించి పరిశుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించారు. రోడ్డు వెంబడి ఉన్న పొదలను తొలగించి, డ్రైనేజీలను శుభ్రం చేయించారు.

డ్రై డే--ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. నీటిని కుండీలు, ఖాళీ పాత్రలు, ఇతర పాత్రల్లో నిల్వ ఉంచకూడదని, అలా ఉంచితే దోమలు పెరిగి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంటుందని తెలిపారు. అందువల్ల నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు పారబోసి తాజా నీటిని ఉపయోగించాలని సూచించారు. అనంతరం పట్టణంలోని మంచినీటి వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించారు.



ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మున్సిపల్ ఇంజనీర్ మురళి మోహన్ రెడ్డి, ఏఈ వసంత, శానిటరీ ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్, శ్రీనివాస్ జి, వజ్ర కుమార్ రెడ్డి, టీపిబిఓ సాయి కృష్ణ, ఆశా వర్కర్లు, కార్యాలయ సిబ్బంది, ఎన్‌సీసీ విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమం

**చిన్నంబావి, మార్చి 13 (ప్రజాజ్యోతి):**



చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో శుక్రవారం ఉదయం 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా హాస్టల్ వర్కర్లు, విద్యార్థులు కలిసి హాస్టల్ ప్రాంగణం మరియు పరిసరాలను శుభ్రపరిచారు. అలాగే బాత్రూమ్స్, టాయిలెట్స్‌ను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిరోజూ హాస్టల్‌ను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల విద్యార్థులు ఇప్పటివరకు ఎలాంటి వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా, ఆనందంగా ఉన్నారని తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ మంచి ర్యాంకులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, హాస్టల్ విద్యార్థులు, వర్కర్లు నరేష్, గోవిందు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 13:

శుక్రవారం ఉదయం 11:00 గంటల సమయంలో మనోపాడ్ మండలం పల్లెపాడు గ్రామంలోని ఈడుగోని వత్తు సమీపంలోని కృష్ణా నదిలో ఒక గుర్తు తెలియని పురుషుని మృతదేహం కనిపించినట్లు పల్లెపాడు గ్రామ ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి సి.నరేందర్ రెడ్డి పోలీసులకు సమాచారం తెలుపగా సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించగా బీచుపల్లి వైపు నుండి చిన్న పాయ ప్రవహిస్తూ నీటిలో కొట్టుకుని వచ్చిన గుర్తు తెలియని మగ వ్యక్తి శవం మృతుడి వయస్సు సుమారు 35 సం"ఎత్తు సుమారు 5.5 అడుగులు రంగు చామనచాయగా ఉంది.మృతుడు గోధుమవర్ణం కలర్ ప్యాంట్,పసుపు-ఆకుపచ్చ రంగు షర్ట్ మరియు బ్లూ కలర్ బనియన్ ధరించి ఉన్నాడు.శవం కొంత కుళ్లిన స్థితిలో ఉంది.మృతుడి గురించి విచారణ చేయగా ఎవరూ గుర్తించలేదు. అనంతరం శవాన్ని గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు.మృతుడి గుర్తింపును తెలుసుకునేందుకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే లేదా సంబంధిత సమాచారం తెలిసిన వారు సమీప కోదండాపూర్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగలరు.

## వేడి నీటిలో పడి గాయపడిన చిన్నారి సాయిశ్రీకి ప్రభుత్వం అండ..

**మిషన్ వాత్సల్య పథకం కింద రూ.25 వేల తక్షణ సహాయం**

**మహబూబ్‌నగర్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

వేడి నీటిలో పడి గాయపడిన చిన్నారి సాయిశ్రీకి మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా అవసరమైన సహాయం అందిస్తున్నట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి జరీనా బేగం తెలిపారు. బాలనగర్ మండలం బాలాజీ తాండాకు చెందిన 38 నెలల చిన్నారి సాయిశ్రీ ప్రమాదవశాత్తు వేడి నీటిలో పడి తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం ఆమెకు కూకట్‌పల్లి ఆకార్ ఆశ ఆసుపత్రిలో ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

మిషన్ వాత్సల్య పథకం ఎస్ ఓ పి ప్రకారం తక్షణ ఉపశమనం కింద రూ.25 వేల ఆర్థిక సహాయం జిల్లా కలెక్టర్ ద్వారా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చిన్నారి చికిత్స పొందుతున్న ఆసుపత్రిలో మానసిక ధైర్యం కల్పించేందుకు ప్రతిరోజు ఒక సూపర్వైజర్ లేదా సోషల్ వర్కర్‌ను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

ఈ ఘటనకు బాధ్యులైన అంగన్వాడీ టీచర్ మరియు అంగన్వాడీ హెల్పర్‌పై కూడా చర్యలు తీసుకున్నట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి జరీనా బేగం వెల్లడించారు.

# ప్రమాద లక్షణాలున్న గర్భిణీల గుర్తింపుపై ఏఎన్ఎంలకు శిక్షణ

## - సురక్షిత ప్రసవాల కోసం సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలని సూచన

**మహబూబ్‌నగర్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రమాద లక్షణాలు గల గర్భిణీలను ముందుగానే గుర్తించి సమగ్ర ఆరోగ్య సేవలు అందించడంపై జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏఎన్ఎంలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రోగ్రాం అధికారి డా. శివకాంత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. కృష్ణ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. రంగా అజ్మీరా కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఏఎన్ఎమ్ గర్భిణీలు గర్భం ధరించిన వెంటనే నమోదు చేసి పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు. అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ప్రమాదకర లక్షణాలను ముందుగానే గుర్తించి స్థానిక వైద్యాధికారులు, స్త్రీ వైద్య నిపుణుల ద్వారా చికిత్సలు అందించి సురక్షిత ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాతృ మరణాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తరువాత ఆర్మాన్-- యూనిసెఫ్ ఎన్జీఓ నుంచి డా. బి. కావ్య, డా. సర్వాణి పాల్గొని పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. జ్వరం, 20 వారాలలోపు రక్తస్రావం, మానసిక




ఆరోగ్య సమస్యలు, మూర్ఛ వ్యాధి, కామెర్లు, పిండ కదలికలు తగ్గడం, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు, హెచ్ఐవీ సోకడం, అధిక రక్తపోటు, క్షయ వ్యాధి వంటి సమస్యలను గుర్తించడం, వాటి నిర్ధారణ, చికిత్సలు, సమతులాహారం, వ్యాయామం, విశ్రాంతి వంటి అంశాలపై ఏఎన్ఎంల బాధ్యతల గురించి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. శివకాంత్, ఆర్మాన్ ఎన్జీఓ శిక్షకులు డా. బి. కావ్య, డా. సర్వాణి, డా. రాజు, డా. విద్య, నాగరాజు శెట్టి హెల్త్ ఎడ్యుకేటర్, హన్మంతు హెల్త్ ఎడ్యుకేటర్, ఇంచార్జ్ ఎస్ ఓ అవినాష్, మహేష్, సూపర్వైజర్ సురేష్ మరియు జిల్లాలోని ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# చాగదోనలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహణ



**గట్టు మార్చి 13(ప్రజా జ్యోతి):**

చాగదోన కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ఉన్న పాఠశాలల విద్యార్థులకు జడ్పీహెచ్ఎస్ చాగదోన పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో సాధారణ జ్ఞానం,పోటీ భావన పెంపొందించేందుకు ఈ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పీహెచ్ఎస్ చాగదోన పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు మోహన్ రెడ్డి,ఎమ్‌పీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు అయ్యర్ స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాధారణ జ్ఞానం పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు,శిక్షణ ఫౌండేషన్ సీనియర్ మెంటార్ బాగ్యమాన్, మెంటార్లు హనుమంతు,గంగయ్య,రంగస్వామి,శ్రీశైలం,వినయ్,ప్రేమరాజు పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల ఫలితాల్లో మొదటి బహుమతి ఎమ్‌పీహెచ్ఎస్ బోయలగూడెం పాఠశాల విద్యార్థులు, రెండో బహుమతి ఎమ్‌పీపీఎస్ బల్గేరా (హరిజనవాడ) విద్యార్థులు,మూడో బహుమతి ఎమ్‌పీపీఎస్ చాగదోన పాఠశాల విద్యార్థులు సాధించారు. విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానవృద్ధి,ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు పాఠశాలల మధ్య స్నేహపూర్వక పోటీ వాతావరణం ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు.

# షీ టీమ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

**గద్వాల మార్చి 13(ప్రజా జ్యోతి):**

జోగుళాంబ గద్వాల్ జిల్లాలో బాలికలు,మహిళల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని,జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో గోనుపాడు గ్రామంలోని పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవ్ టీజింగ్,మహిళలపై వేధింపులు,పబ్లిక్ ప్రదేశాలలో మహిళలకు ఎదురయ్యే ఇబ్బంది /ప్రమాద ఘటనలు,వాటిని ఎలా గుర్తించాలి,వాటినుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. బస్ స్టాండ్లు,రైల్వే స్టేషన్లు,స్కూళ్లు,కళాశాలలు వంటి జనసంచార ప్రాంతాల్లో మహిళలను వేధించే వ్యక్తులను గుర్తించడంలో షీ టీమ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వేధింపులకు గురయ్యే సందర్భంలో విద్యార్థులు ఎటువంటి సంకోచం లేకుండా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712670312 కు సంప్రదించాలని సూచించారు. ఇట్టి సమయంలో కాల్ చేసిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచుతాము అని తెలిపారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని,ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసి,కఠిన చర్యలు తీసుకున్నట్లు షీ టీమ్



తెలిపింది. జిల్లా పోలీస్ శాఖ బాలికలు,మహిళల భద్రత,గౌరవ పరిరక్షణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని,ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా విస్తరించనున్నట్లు అధికారులు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో షీ టీమ్ పి.సి.లు హనుమంతు,యశ్వంత్,లోకేశ్వరీ,దివ్యవాణి, ప్రిన్సిపాల్ టి రామ్మోహన్,హెచ్.ఓ.డి భరత్ కుమార్,స్టాఫ్,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## '99 డేస్ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం

**మల్దకల్ మార్చి 13(ప్రజా జ్యోతి):**

జోగులాంబ జిల్లా మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో '99 డేస్ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్దకల్ ఎంపీడీవో,గ్రామ సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ,డ్రై డే ఫ్రైడే,గ్రామ శానిటేషన్,చెట్ల పెంపకం వంటి కార్యక్రమాలను రోజువారీగా చేపడుతూ జూన్ 12 వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,99 రోజుల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. పెద్దపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణు,ఉపసర్పంచ్ లక్ష్మి నర్సిములు,వెంకటేష్,ఆశా వర్కర్,గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# ఎన్.ఎస్.ఎస్. క్యాంప్ కార్యక్రమం ముగింపు





**గద్వాల (ప్రజా జ్యోతి) మార్చి 13:**

ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, గద్వాల్ అన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో వెంకంపేట గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక వేసవి శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ.మీనాక్షి హాజరై మాట్లాడుతూ..ఎవరైనా ఒక పని చేస్తేనే దాన్ని శ్రమ విలువ తెలుస్తుంది. విద్యార్థులలో సామాజిక బాధ్యత,క్రమశిక్షణ మరియు సేవా భావం పెరుగుతాయి అని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఎన్.ఎస్. ఎస్.వాలంటీర్లు చేసిన సేవలను ప్రిన్సిపాల్ అభినందించారు.
గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు మొక్కలు నాటడం యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించామని ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.జగన్ మోహన్ తెలిపారు. ముగింపు కార్యక్రమంలో కౌన్సిలర్ ఎం.చిన్న రాములు ప్రిన్సిపాల్ డా. ఎ.మీనాక్షి తో కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఎన్.ఎస్.ఎస్ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ రమేష్, అధ్యాపకులు ఎం.దౌజా, ఎం.సమత,ఎం.వనిత, గ్రామ యువకులు హరినాథ్ రెడ్డి,నరేష్ మరియు మాజీ కౌన్సిలర్ రాంచంద్రయ్య, పాల్గొన్నారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు

## - డ్రై డే--ఫ్రైడే అవగాహన కార్యక్రమాల పర్యవేక్షణ

**మహబూబ్‌నగర్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 8వ రోజు జడ్చర్ల మండలం పోచమ్మగడ్డ, మల్లెబోయినపల్లి గ్రామపంచాయతీల్లో నిర్వహించిన పరిశుభ్రత మరియు డ్రై డే--ఫ్రైడే కార్యక్రమాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పి సీఈఓ మరియు ఇన్‌చార్జ్ డీపీఓ వెంకట్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది ఇంటింటికి తిరిగి డ్రై డే--ఫ్రైడే కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలోని ఓహెచ్ఎస్ఆర్ నీటి ట్యాంకులను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీడీఓ, ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు.



# గూడెం గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సమావేశం





**చిన్నంబావి, మార్చి 13 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలంలోని గూడెం గ్రామంలో శుక్రవారం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల ప్రణాళికపై గ్రామపంచాయతీ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి అధ్యక్షతన గ్రామ వార్డు సభ్యులు, గ్రామ సెక్రటరీ, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, యువకులు మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. సమావేశంలో గ్రామంలో ఉన్న పలు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా రోడ్ల పరిస్థితి, మంచినీటి సమస్యలు మరియు గ్రామ అభివృద్ధికి అవసరమైన చర్యలపై గ్రామస్థులతో చర్చించి సూచనలు తీసుకున్నారు. అలాగే 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమంలో భాగంగా గ్రామ వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. గ్రామ సమస్యలను పరిశీలించి అందరి సమక్షంలో తగిన పరిష్కారాలను నిర్ణయించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శోభ, వార్డు సభ్యులు మోహన్ యాదవ్, శివుడు, బాలకృష్ణ, శ్రీదేవి, ఈశ్వరమ్మ, గ్రామ సెక్రటరీ విక్రమ్ యాదవ్, ఆశా వర్కర్లు యశోద భాయి, రామచంద్రమ్మ, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సంక్షేమ పథకాలను.. విస్మరించడం సరైంది కాదు

**- ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి**

**- పట్టణంలో రేషన్ దుకాణాలపై ఆకస్మిక తనఖీ**







**నాగర్ కర్నూల్ మార్చ్ 13(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**

పేద ప్రజలకు అందజేస్తున్న నిత్యవసర సరుకుల్లో.. అంత్యోదయ.. కార్డులను విస్వారించడం సరైంది కాదని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో శుక్రవారం పట్టణ కేంద్రంలోని6 నెంబర్ రేషన్ షాప్ లో సందర్శించి రేషన్ షాప్ లో దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అంతోదయ కార్డులపై.. లబ్ధిదారులకు బియ్యం చక్కెర ఇస్తున్నారా లేదా అని ప్రశ్నించగా? డీలర్ ఇవ్వడం లేదని సమాధానం తెలుపగా సదరు డీలర్ పై అగ్రహారం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు డీలర్ షాపులపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పట్టణ కేంద్రంలోని మారుతి నగర్ లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో గుడ్ల నాణ్యతపై సారించాలని అంగన్వాడీ టీచర్లు ఆదేశించారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లో భాగంగా అన్ని కూరగాయలతో వడ్డే నిబంధనలకు తోట్లు పొడుస్తూ, టమాట తో కూరగాయలు పెట్టడంపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ క్రమంలో మీ కుటుంబ సభ్యులకు ఇలాగే భోజనం వడ్డిస్తారా అని హెచ్ఎం ను ప్రశ్నించారు. అదేవిధంగా పట్టణ కేంద్రంలోని రైస్ గోదాంలో వచ్చినా స్టాక్ లో అవకతవకలు ఏమైనా జరగాయని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని డీలర్ షాపులలో డీలర్లు అంత్యోదయ కార్డులను విస్మరించడం సరైన పద్ధతి కాదని ఆయన మండిపడ్డారు. ఆయన వెంట ఆర్డిఓ యాదగిరి, డిటిడిఓ ఫిరంగి, డీఈఓ రమేష్ కుమార్, ఎమ్మార్వో సైదులు సంబంధిత ఉన్నత అధికారులు తదితరులు ఉన్నారు

## ఖాజీపూర్ గ్రామంలో నూతన అంగనవాడి కేంద్రానికి భూమి పూజ

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు,కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు**



నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో నూతన అంగనవాడి కేంద్రం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి సహకారంతో ఈ అంగనవాడి కేంద్రం ఖాజీపూర్ గ్రామానికి (కడా)నుండి రూ.20 లక్షలతో మంజూరు కావడం జరిగింది. గ్రామ సర్పంచ్ యం.సాయప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మద్దూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిములు,కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామంలో చిన్నారులు మరియు గర్భిణీ స్త్రీలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అంగనవాడి కేంద్రం నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. ఖాజీపూర్ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డికి మరియు మండల ప్రజా ప్రతినిధులకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షాజిల్,ఏ ఈ సందీప్ రెడ్డి అంగనవాడి టీచర్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులుగోవిందు,పద్మ,మరియు,శ్రీనివాస్,సి.చంద్రప్ప,రఘు,కృష్ణ,బీములు,ఖాజా,పి.కృష్ణ,లాలప్పగ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ల పునరుద్ధరణకు ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు

**- రూ.13 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 13 (ప్రజాజ్యోతి):**

పట్టణంలోని రెండు కమ్యూనిటీ హాల్ల పునరుద్ధరణకు ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు మంజూరు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం పనులను ప్రారంభించారు. టీచర్స్ కాలనీలో గల టీచర్స్ కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణకు రూ.8 లక్షలు, 11వ వార్డు ఎన్టీఆర్ కాలనీలోని తాపీ మేస్త్రి సంఘం భవన పునరుద్ధరణకు రూ.5 లక్షలు ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుంచి మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శుక్రవారం ఆయా పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామా అభివృద్ధికి వార్డు సభ్యులే కీలకం: ఎంపిడిఓ రామస్వామి

**పెద్దమారూర్ లో రెండవ విడత వార్డు సభ్యుల శిక్షణ ముగింపు సభ**

**నిధుల వినియోగం ప్రజా సమస్యల పరిష్కారం పై మార్గని నిర్దేశం**




**చిన్నంబావి, మార్చి 13 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద మారూర్ గ్రామ రైతు వేదికలో గత ఐదు రోజులుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. శిక్షణ ముగింపు సభకు గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ ఇన్చార్జి ఎంపీడీవో అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వార్డు సభ్యులు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి లక్ష్యాలు. పారదర్శక పరిపాలన విధానం. పంచాయతీ రాజ్ వ్యవస్థ బాధ్యతలు వంటి అంశాలపై సభ్యులకు విస్తృతంగా శిక్షణ అందించినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు చేయడం. నిధుల సమర్ధ వినియోగం. పారిశుద్ధ్య నిర్వహణ. ప్రజా సమస్యల పరిష్కారం సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినట్లు వెల్లడించారు. శిక్షణతో సభ్యుల్లో బాధ్యతా భావం పెంపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన వార్డు సభ్యులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారులుఈ టిఓటీలు రాజబాబు, గోపాల్ రెడ్డి, రాజు, బాలశేషు, పెద్ద మారూర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, పెద్ద మారూర్ గ్రామ సర్పంచ్ కేతపగ జయమ్మ లక్ష్మయ్యతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# సొంతింటి కల సాకారం

## - ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మార్చి 13 (ప్రజాజ్యోతి):**
ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హాజరై లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ రూ.5 లక్షల విలువైన ఇండ్లను మంజూరు చేసి తమలాంటి నిరుపేదలకు సొంత గూడు కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇల్లు లేక ఎన్నో సంవత్సరాలు పాత ఇండ్లలో భయాందోళనల మధ్య జీవించామని, ఇప్పుడు సొంత ఇల్లు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. వనపర్తి పట్టణం 19వ వార్డుకు చెందిన జక్కుల మాధవి--మహేష్, పేట సూర్యమ్మ--వెంకటస్వామి, నందిపేట భాగ్యమ్మ--నాగరాజు, సాధికా బేగం--లాలూ మీయలకు గృహప్రవేశాలు నిర్వహించారు. అలాగే 5వ వార్డుకు చెందిన సురేష్--జయమ్మ, శారద--బాలు లకు కూడా ఇండ్లు మంజూరయ్యాయి. జయమ్మ మాట్లాడుతూ ఇల్లు లేక ఎన్నో కష్టాలు పడ్డామని, ఇప్పుడు సొంత ఇల్లు రావడంతో ఆనందంతో కన్నీళ్లు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొలి తెలుగు కవయిత్రి మొల్ల జీవితం అందరికీ ఆదర్శం

## - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 13 (ప్రజాజ్యోతి):**
తొలి తెలుగు కవయిత్రి మొల్ల మాంబ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో కుమ్మరి శాలివాహన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మొల్ల మాంబ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులుగా ఉన్న కుమ్మరి వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులను శాలివాహన సంఘం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మొల్ల మాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పండితులకు మాత్రమే కాకుండా సాధారణ ప్రజలకు కూడా అర్థమయ్యే రీతిలో రామాయణాన్ని రచించి ప్రజలకు అందజేసిన కవయిత్రి మొల్ల మాంబ గొప్ప దార్శనికురాలని కొనియాడారు. వాల్మీకి రచించిన రామాయణాన్ని తనదైన శైలిలో తెలుగులో సులభంగా అందరికీ అర్థమయ్యే విధంగా రచించడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. మొల్ల మాంబ కుమ్మర (శాలివాహన) కులంలో జన్మించడం తమకు గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# కోటకొండలో విజయవంతంగా ముగిసిన మెగా ఉచిత వైద్య శిబిరం

## డాక్టర్ నర్సింగ్ రావు



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 13 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోటకొండ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైందని తెలియజేశారు డాక్టర్ నర్సింగ్ రావు, ఉదయం 10 గంటలకు గ్రామ సర్పంచ్ ఈ.వెంకట్ రాములు గౌడ్, ఉప సర్పంచ్ చెన్నప్ప యాదవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి, వార్డు మెంబర్ పేరపళ్ళ రఫీ, కాశీనాథ్, ఎడ్ల రాజు ప్రభంజన్ రావు, రామకృష్ణ, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు వార్డు మెంబర్లు కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు, అనంతరం ప్రజలకు వైద్య శిబిరంలో ఏ రకమైన వైద్యం అందిస్తున్నారో డాక్టర్ల దగ్గరికి వెళ్లి ప్రజాప్రతినిధులు డాక్టర్లు పరిశీలించారు, కోటకొండ గ్రామంలో ఇలాంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం నిజంగా గొప్ప విషయమని ప్రజలందరూ కూడా ఇలాంటి ప్రభుత్వ వైద్యం క్యాంపులను ఉపయోగించుకొని తమ ఆరోగ్యాన్ని మెరుగుగా ఉంచుకోవాలని వారు ప్రజలకు సూచించారు, ప్రభుత్వాలు ప్రభుత్వ డాక్టర్లు ప్రజల కోసమే ఉంటారని వారితో వైద్యం చేయించుకోవడం మన బాధ్యత అని ప్రజలకు, సూచించారు, ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎన్నో రకాలైన రోగాలకు టెస్టులు చేసి వారికి ఇక్కడే మందులు ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ నర్సింగ్ రావు వారికి,తెలియజేశారు డెంటల్ గైనలజిస్ట్, జనరల్ మెడిసిన్స్, ఈఎన్టి ప్రత్యేక డాక్టర్ల బృందం క్యాంపులో ప్రజలకు టెస్టులు చేసి వారికి ఇక్కడే మందులు ఇవ్వడం జరిగిందని అన్నారు, ఓపి 100 నుంచి 150 మంది ఓపీ నమోదు అయ్యింది,, ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామంలోని తాజా మాజీ ప్రతినిధులు డాక్టర్లు , మొహమ్మద్ మంజూర్, డాక్టర్ చందన, డాక్టర్ శృతి, డాక్టర్, విరోజా, డాక్టర్ వినోద్, సూపర్వైజర్ సరస్వతి, ల్యాబ్ టెక్నీషియన్ దశరథ్, ఏఎన్ఎం లు అనురాధ, సావిత్రమ్మ, అరుణ సుజాత, ఆశ వర్కర్లు రాధిక అంజమ్మ కల్పనా, వెంకటేశ్వరి, జయమ్మ, రేణుక మంజుల, స్టాఫ్ నర్స్ నిర్మల, చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు



**మహబూబ్‌నగర్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
నూతనంగా రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఏపి మిథున్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వేం నరేందర్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.రాజ్యసభ సభ్యుడిగా ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

# మోడీకి వ్యతిరేక నిరసనలో అరెస్ట్

## జాతీయ యూత్ కాంగ్రెస్ నేత నరసింహ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన నేతలు



**మహబూబ్‌నగర్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జడ్చర్లకు చెందిన భారత యువజన కాంగ్రెస్ జాతీయ సమన్వయకర్త నరసింహ యాదవ్ న్యూఢిల్లీలో నిర్వహించిన ఇండియా ఏ ఐ ఇంపాక్ట్ సమ్మిట్ సందర్భంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్‌తో పాటు ఇతర యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా చొక్కాలు లేకుండా నిరసన వ్యక్తం చేశారు. భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందంపై ప్రభుత్వం రాజీ పడిందని ఆరోపిస్తూ వారు నిరసన తెలిపారు. ఈ నిరసన నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు నరసింహ యాదవ్‌తో పాటు పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ ఓబీసీ కన్వీనర్ కేతూరి వెంకటేష్ జడ్చర్లలోని నరసింహ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యాదవ యువజన సంఘం అధ్యక్షుడు నాచ శ్రీనివాస్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**హైదరాబాద్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎర్రబెల్లి స్వర్ణకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తూ పార్టీకి మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# సమయానికి నిధులు విడుదల కాక.. జీతం రాక ఆవేదనలో 108 అంబులెన్స్ సిబ్బంది

## గత ఆరు నెలలుగా నిధులు విడుదలలో జాప్యం చేస్తున్న ప్రభుత్వం

## ప్రతినెల క్రమం తప్పకుండా నిధులు విడుదల చేయాలి 108 అత్యవసర సేవలకు ఈ ప్రభుత్వం




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 13( ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా ప్రాణాపాయ పరిస్థితుల్లో ప్రజలప్రాణాలను కాపాడేందుకు పగలు--రాత్రి తేడా లేకుండా సేవలందిస్తున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఈరోజు తమ కుటుంబాల పోషణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతినెల రావాల్సిన జీతాలు సకాలంలో అందకపోవడం వల్ల వారి జీవితం కష్టాల్లో మునిగిపోయింది.ఇప్పటికే అరకొరగా వచ్చే జీతాలు కూడా సమయానికి అందకపోవడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న 108 సిబ్బంది తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలు కాపాడే సేవ చేస్తున్న వారే తమ కుటుంబాలను పోషించలేని పరిస్థితికి చేరుకోవడం బాధాకరం.ప్రతినెల 10వ తేదీ లోపు జీతాలు అందకపోవడం వల్ల ఇంటి అద్దెలు చెల్లించడం, పిల్లల స్కూల్ ఫీజులు ఇవ్వడం, నెలవారీ ఈఎంఐలు తీర్చడం చాలా కష్టంగా మారింది. కొంతమంది సిబ్బంది అయితే రోజువారీ ఖర్చులకు కూడా డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. లిప్రజల ప్రాణాలను రక్షించేందుకు ఎప్పుడూ ముందుండే 108 సిబ్బంది ఈరోజు తమ సమస్యలతో నిస్సహాయ స్థితిలో ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి రావాల్సిన బకాయిలను విడుదల చేసి, ప్రతి నెల నిధులను సకాలంలో విడుదల చేసి జీతాలు సమయానికి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని 108 సిబ్బంది వేడుకుంటున్నారు.

# ఆర్డీవోగా ట్రైనీ కలెక్టర్ కే. ప్రణయ్ కుమార్ ఐఏఎస్



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 13( ప్రజా జ్యోతి)** 12.03.2026 నుండి 15.04.2026 వరకు 5 వారాల కాలపరిమితికి గాను శుక్రవారం అధికారికంగా విధులు/బాధ్యతలు స్వీకరించారు. నారాయణ పేట రెవెన్యూ డివిజన్ అభివృద్ధి కోసం జిల్లా పరిపాలన ట్రైనీ కలెక్టర్ ను ఆర్డీవో గా 5 వారాల కాల పరిమితికి గాను నియమించడం జరిగింది. అందుకు గాను ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ... నారాయణపేట రెవెన్యూ డివిజన్ లో మౌలిక వసతుల పర్యవేక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుపై ప్రత్యేక దృష్టిసారిస్తానని, అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొని 5 వారాల వ్యవధిలో పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ప్రణయ్ కుమార్ పేర్కొన్నారు. కాగా రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, మండల అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రెవెన్యూ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# 10వ తరగతి విద్యార్థులకు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శుభాకాంక్షలు

## - భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచన

**మహబూబ్‌నగర్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )** శనివారం నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను రాయనున్న విద్యార్థులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయం, ఆందోళనకు గురి కాకుండా ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షలకు ముందు సరైన ప్రణాళికతో చదవడం, సమయపాలన పాటించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇప్పటి వరకు చదివిన పాఠాలపై నమ్మకం ఉంచుకుని ప్రశాంతంగా పరీక్షలు రాస్తే మంచి మార్కులు సాధించవచ్చని తెలిపారు.
తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ వారికి అనుకూలమైన వాతావరణం కల్పించాలని కోరారు. జిల్లా యంత్రాంగం పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 13,217 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించామని, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.10వ తరగతి పట్టా విద్యార్థుల జీవితానికి తొలి మెట్టు అని పేర్కొంటూ, పరీక్షలు రాయనున్న ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని మధుసూదన్ నాయక్ ఆకాంక్షించారు.



# హోటళ్లు, రెస్టారెంట్లపై పౌర సరఫరాల శాఖ దాడులు

## - డొమెస్టిక్ గ్యాస్‌ను వాణిజ్యానికి వినియోగించిన వారిపై కేసులు



**మహబూబ్‌నగర్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )** జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లపై పౌర సరఫరాల శాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. శుక్రవారం మహబూబ్‌నగర్, జడ్చర్ల, భూత్పూర్ ప్రాంతాల్లో పౌర సరఫరాల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం 6ఏ కింద 31 కేసులు నమోదు చేసి, 54 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.
ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని పౌర సరఫరాల శాఖ అధికారులు హెచ్చరించారు.

# జోరుగా డ్రై డే కార్యక్రమాలు - చెరువుల శుభ్రత, ఫాగింగ్‌తో ప్రజా పాలన కార్యక్రమం కొనసాగింపు

## ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శుభ్రత కార్యక్రమాలు




**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ ఒ గ్రామీణ ఉపాధి శాఖ ద్వారా శుక్రవారం 8వ రోజు కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించారు.జిల్లాలోని 16 మండలాలలో మొత్తం 423 గ్రామ పంచాయతీలలో శుక్రవారం "డ్రై డే"గా పాటించారు. జిల్లాలో శుభ్రపరిచేందుకు 28 చెరువులను గుర్తించగా, వాటిలో 27 చెరువులను శుభ్రపరిచారు. అలాగే 174 గ్రామ పంచాయతీలలో ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు.అడ్డాకల్ మండలంలోని మొత్తం 17 గ్రామ పంచాయతీలలో "డ్రై డే" పాటించగా, నాలుగు గ్రామ పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు.బాలనగర్ మండలంలోని 37 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించారు. పెద్ద మొత్తంలో చెత్త విడుదల చేసే దుకాణదారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఒక చెరువును శుభ్రపరిచారు. తొమ్మిది పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు.భూతపూర్ మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించారు. 18 పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు. పోతులమడుగు గ్రామ పంచాయతీ ప్రత్యేకంగా నమోదు చేయబడింది.సీసీకుంట మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించారు. 14 పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు. చెరువుల శుభ్రతకు గుర్తింపులు లేవు.దేవరకద్ర మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించగా, ఐదు పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు.గండీడ్ మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించగా, 18 పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు.హన్వాడ మండలంలోని 35 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించారు. ఆరు సరస్సులు, చెరువులను గుర్తించగా ఐదు చెరువులను శుభ్రపరిచారు. ఐదు పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు.జడ్చెర్ల మండలంలోని 45 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించారు. 12 సరస్సులు, చెరువులను గుర్తించి వాటన్నిటిని శుభ్రపరిచారు. 11 పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు.కోయిల్కొండ మండలంలోని 44 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించగా, ఎనిమిది పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు. చెరువుల శుభ్రతకు గుర్తింపులు లేవు.కౌకుంట్ల మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించగా, ఆరు పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు.మహబూబ్‌నగర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించారు. ఒక చెరువును శుభ్రపరిచారు. 22 పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు.మిడ్జిల్ మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించారు. ఐదు చెరువులను గుర్తించి పూర్తిగా శుభ్రపరిచారు. మూడు పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు.మొహమ్మదాబాద్ మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించగా, 13 పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు.మూసాపేట్ మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించగా, 13 పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు.నవాబ్‌పేట్ మండలంలోని 42 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించగా, 12 పంచాయతీలలో ఫాగింగ్ నిర్వహించారు.రాజాపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో "డ్రై డే" పాటించారు. మూడు చెరువులను గుర్తించి వాటన్నిటిని శుభ్రపరిచారు. 16 పంచాయతీలలో ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు.




# టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన జిల్లా కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జరిగిన ఈ భేటీలో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఏపి మిథున్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేసి నాయకత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.



# ఓటర్ల జాబితా సవరణకు మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### - బూత్ స్థాయి అధికారులకు సహకారం అందించి ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలి



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలతో మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి ఓటర్ల వివరాలను సరిచూసి మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు గ్రామ పాలన అధికారులు తదితరులను బూత్ స్థాయి అధికారులకు సహాయకులుగా నియమించి సమన్వయంతో పని చేయాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని చెప్పారు.
బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, పర్యవేక్షకులు మరియు ఏఈఆర్‌వోలు వారికి అవసరమైన మార్గనిర్దేశం చేస్తూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫారం--6, ఫారం--7, ఫారం--8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కూడా సూచించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎన్నికల డీటీ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ సెంటర్ ఏర్పాటుకై భవనాల పరిశీలన

### నిరుద్యోగ విద్యావంతులకు ఉపాధి అవకాశాలు మెరుగు
### టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి,మార్చ్ 13 (ప్రజా జ్యోతి):
కల్వకుర్తి ప్రాంత నిరుద్యోగ విద్యావంతులకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు టాస్క్ సెంటర్ దోహదపడుతుందని టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తిలో టాస్క్ సెంటర్ ఏర్పాటు కోసం శుక్రవారం టాస్క్ బృందం సభ్యులతో పాటు కల్వకుర్తి మాజీ సర్పంచులు బృంగి ఆనంద్ కుమార్,పసుల సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్షానవాజ్ ఖాన్, కౌన్సిలర్లు,(తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డెవలప్మెంట్) పలు భవనాలను పరిశీలించారు. టాస్క్ సీఓఓ,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, టాస్క్ రీజనల్ హెడ్ నవీన్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జీ రవికిరణ్ తదితరులు పలు భవనాలు పరిశీలించారు. మండల పరిషత్ ఆఫీసు కాంప్లెక్స్లో ఉన్న మీటింగ్హాల్ సెంటర్ నిర్వహణకు సరిపోతుందని సూత్రప్రాయంగా నిర్ణయించారు. ఎంపీపీ మీటింగ్ హాల్లో టాస్క్ సెంటర్ నిర్వహించేందుకు అనుమతివ్వాలని కల్వకుర్తి ఎంపిడీఓ వెంకట్రాములుకు టాస్క్ రీజనల్ హెడ్ లెటర్ అందజేశారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో కల్వకుర్తిలో టాస్కెంటర్ ఏర్పాటు చేయడానికి కృషిచేస్తామని కల్వకుర్తి మాజీ సర్పంచులు ఆనంద్కుమార్,సుదర్శన్ రెడ్డి అన్నారు.
అనంతరం మాట్లాడిన టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి టాస్క్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో 16 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కల్వకుర్తిలో 17వ సెంటర్ ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.ఐటి, ప్రొఫెషనల్ కోర్సులు,డిగ్రీ పూర్తి చేసిన వారికి టాస్క్ సెంటర్లో మెలకువలు, నైపుణ్యం సాధించడంతో పాటు ఇంటర్వ్యూలను ఎదుర్కొనేందుకు శిక్షణ ఇస్తారని తెలిపారు.మొదటి బ్యాచ్లో 40 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ,ఐటి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే టాస్క్ సెంటర్ల ద్వారా పట్టణ,గ్రామీణ ప్రాంత నిరుద్యోగ విద్యావంతులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ,ఉపాధి రంగంలో నిలదొక్కుని రాణించేందుకు టాస్క్ అండగా ఉంటుందన్నారు. కౌన్సిలర్లు శ్రీకాంత్ రెడ్డి, హన్మనాయక్, మబ్బు రామరాజు,మాజీ కౌన్సిలర్లు గోరటి శ్రీను,కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చిన్న రాంరెడ్డి,బాల్రెడ్డి,దామోదర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




ఫోటో; టాస్క్ సెంటర్ ఏర్పాటుకై ఎంపీపీ మీటింగ్ హాల్ పరిశీలిస్తున్న టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి,ఆర్ఓ.సమీర్ రెడ్డి,మాజీ సర్పంచులు బృంగి ఆనంద్కుమార్,పసుల సుదర్శన్రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,కౌన్సిలర్ రామరాజు తదితరులు

## మహిళా సాధికారతే సమాజ ప్రగతికి నాంది

### -అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు

**నాగర్ కర్నూల్ :13 మార్చ్ (ప్రజా జ్యోతి)**
జిల్లా పోలీస్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళా అధికారులకు శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా అధికారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసి అనంతరం నిర్వహించిన ఛగ్ ఆఫ్ ఫర్ పోటీలో మహిళా సిబ్బంది ఎంతోఉత్సాహంతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా దేశ అభివృద్ధిలో కూడా మహిళల పాత్ర ఎంతో కీలకమని నేటి కాలంలో మహిళలు విద్య,వైద్యం,పరిపాలన,రక్షణ,క్రీడలు,సాంకేతిక,రంగాలు సహా అన్ని విభాగాలలో తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని అన్నారు.పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది ధైర్యం నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ప్రజల భద్రతకు విశేషసేవలు అందిస్తున్నారని,శాంతి భద్రతలను కాపాడడంలో మహిళా పోలీసుల పాత్ర కీలకమని అన్నారు.విధుల్లో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా విజయాలు సాధించగలుగుతారని అన్నారు.అనంతరం జిల్లా పోలీస్ శాఖలో విశేష సేవలు అందిస్తున్న మహిళలందరికీ కృతజ్ఞతలుతెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గీతాంజలి,వైద్య సిబ్బంది,డిఎస్పి శ్రీనివాస్,ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావ్,అశోక్ రెడ్డి,ఆర్ఐ జగన్,సబ్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్,గౌస్ పాషా,రజిత,రమాదేవి,లలితా జిల్లా మహిళా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.






## సుంకరి నరసింహ మృతదేహానికి నివాళు లర్పించిన గుండ్రాతి కిరణ్ తేజ గౌడ్.



**కొల్లాపూర్ మార్చి 13 ప్రజాజ్యోతి**
కొల్లాపూర్ పట్టణ 11 వ వార్డు కి చెందిన సుంకరి నరసింహ గారు అనారోగ్యంతో బాధపడుతూ నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతిచెందారు.విషయము తెలుసుకున్న 11 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి యువ నాయకులు గుండ్రాతి కిరణ్ తేజ గౌడ్.శుక్రవారం రోజు బాధితుని నివాసానికి వెళ్లి సుంకరి నరసింహ గారి మృతదేహానికి పూల మాలవేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు కార్యక్రమంలో 11 వ వార్డు కాంగ్రెస్ నాయకులు, జూపల్లి అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్.



**కొల్లాపూర్ మార్చి 13 ప్రజా జ్యోతి**
పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో విషాదం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న చింతకుంట చెన్నయ్య రాత్రి నిద్రలో మృతి చెందారు, ఈవిషయాన్ని గ్రామ పెద్దల ద్వారా తెలుసుకున్న మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్. శుక్రవారం రోజు మధ్యాహ్నం వారి స్వగృహం దగ్గరికి విచ్చేసి చింతకుంట చిన్నయ్యకు పూలమాల వేసి నివాళులర్పించారు.
అలాగే వారి దహన సంస్కారాల ఖర్చులకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా తోడు ఉంటానని వారికి ధైర్యంతెలియజేశారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ బయ్యరాముడు. మాజీ ఎంపిటిసి రవికుమార్,వార్డు మెంబర్లు,యువ నాయకులు బాలింగాచారి. జంగం పెదనాగరాజు, సీనియర్ నాయకులు యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ప్రజా గొంతు నొక్కుతున్న ప్రభుత్వం

కల్వకుర్తి మార్చ్ 13 (ప్రజా జ్యోతి)
రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరుద్యోగ జేఏసీ చేపట్టిన 'చలో హైదరాబాద్ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి మద్దతు తెలుపుతుండగా, బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని బిఆర్ఎస్ నాయకులు దారమోని గణేష్ తీవ్రంగా ఖండించారు.
ఈ సందర్భంగా దారమోని గణేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 'ఉద్యోగ క్యాలెండర్' మరియు '2 లక్షల ఉద్యోగాల' హామీ ఏమైందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు.అరెస్టుల నిరసన నిరుద్యోగ జేఏసీ పిలుపు మేరకు శాంతియుతంగా నిరసన తెలిపేందుకు సిద్ధమైన కల్వకుర్తి బిఆర్ఎస్ నాయకులు దారమోని గణేష్, నక్క ప్రదీప్, బుశిపాకుల రామకృష్ణ, బండి నారాయణ మూర్తి, జోగు విష్ణులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, గొంతు నొక్కడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగదని వారు హెచ్చరించారు.

